# ప్రజా ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ చైర్మన్ గా బొంతు



**కాకినాడ , పెన్ పవర్,ఆగస్టు 4,** ప్రజా ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆస్కర్ రావు కాకినాడ జిల్లా అధ్యక్షునిగా బొంతు శ్రీనివాసరావుని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ బొంతు శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో సంఘాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా ఉద్యోగుల సమైక్యతతో పాటు అందర్నీ కలుపుకుంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ ఉద్యోగుల బలోపేతానికి కృషి చేస్తా నని తెలియజేశారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్లు కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సిబ్బంది బొంతు శ్రీనివాసరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో కె కిషోర్,రామారెడ్డి,పతాంజలి,పి వెంకటేశ్వరరావు, పి సురేష్, నక్క ఆదిలక్ష్మి,జి రమణమ్మ,తదితరులు శ్రీనివాసరావును ఘనంగా సన్మానించారు.

పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకలు ఘనంగా

- తెలుగు భాష,సంస్కృతి అభివృద్ధికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు
- కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**కాకినాడ,పెన్ పవర్ ఆగస్టు 4:** తెలుగు భాషాభివృద్ధికి, సంస్కృతి పరిరక్షణకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు "దివిసీమ గాంధీ"గా ప్రజల మన్ననలు పొందిన మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు ఆశయాలు నేటి యువతకు ఆదర్శమని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు.మండలి వెంకట కృష్ణారావు శతజయంతి సందర్భంగా మంగళవారం కాకినాడ కలెక్టరేట్లో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్తో పాటు ఇతర అధికారులు మండలి వెంకట కృష్ణారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,అవనిగడ్డ శాసనసభ నియోజకవర్గం నుంచి 1972లో ఏకగ్రీవంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన మండలి వెంకట కృష్ణారావు ప్రజాసేవలో విశిష్టమైన ముద్ర వేశారని అన్నారు. దివిసీమ ప్రాంతంలోని నిరుపేదలకు బంజరు భూములు పంపిణీ చేసే కార్యక్రమానికి 1955లోనే శ్రీకారం చుట్టి, సుమారు 15 వేల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేయడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.1974లో విద్యా, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన, 1975లో హైదరాబాద్లో నిర్వహించిన తొలి ప్రపంచ తెలుగు మహాసభలకు కార్యనిర్వాహక అధ్యక్షుడిగా వ్యవహరించి విజయవంతం చేశారని గుర్తు చేశారు. అలాగే అంతర్జాతీయ తెలుగు కేంద్రం తొలి అధ్యక్షుడిగా కూడా విశిష్ట సేవలు అందించారని పేర్కొన్నారు.మండలి వెంకట కృష్ణారావు ఆశయాలు, విలువలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి (సీఈఓ), జిల్లా పర్యాటక శాఖ అధికారి లక్ష్మణరావు, జిల్లా పరిషత్ పరిపాలనాధికారి (ఏవో) ఎం. బుజ్జిబాబు, పర్యాటక శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శంఖవరం ఎస్సీ హాస్టల్ తొలగింపు యత్నం నిలిపివేయాలి....



- ఎస్సీ కమిషన్కు జై భీమ్ మాల మహానాడు వ్యవస్థాపకుడు వినతి
- దర్యాప్తు చేపట్టాలని విజ్ఞప్తి

**శంఖవరం పెన్ పవర్ ఆగస్టు 05:-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లో శంఖవరం మండలం శంఖవరం గ్రామంలో నాలుగు దశాబ్దాలుగా నిరుపేద దళిత విద్యార్థులకు విద్యా సేవలు అందిస్తున్న ఎస్సీ హాస్టల్ను తొలగించే ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని రాష్ట్ర జై భీమ్ మాల మహానాడు వ్యవస్థాపకులు కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అలాగే ఈ అంశాన్ని కాకినాడ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. శంఖవరం ఎస్సీ హాస్టల్లో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉన్నప్పటికీ, హాస్టల్ను తొలగించేందుకు కుట్ర జరుగుతోందని కిరణ్ కుమార్ ఆరోపించారు. ఈ హాస్టల్ ద్వారా అనేక మంది దళిత విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడ్డారని పేర్కొన్నారు. ఇలాంటి హాస్టల్ను తొలగించడం వల్ల పేద విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.

విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరినట్లు తెలిపారు. దళిత విద్యార్థుల విద్యకు భంగం కలగకుండా ప్రభుత్వం హాస్టల్ను కొనసాగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ విజయ్, శివకోటి సత్యనారాయణ కర్రి నూకరాజు పలివెల చిట్టిబాబు పలువురు దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా సమాఖ్య ఆడిట్కు చార్టెడ్ అకౌంటెంట్లు కావాలి

**3--5 ఏళ్ల అనుభవం ఉన్న సీఏలకు ప్రాధాన్యం**

**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 4:** కాకినాడ జిల్లా సమాఖ్యతో పాటు దాని పరిధిలోని మండల సమాఖ్యలు, గ్రామ సంఘాలకు సంబంధించిన 2025--26 ఆర్థిక సంవత్సర లావాదేవీల ఆడిట్ నిర్వహించేందుకు అనుభవజ్ఞులైన చార్టెడ్ అకౌంటెంట్లు (సీఏలు) కావాలని డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా సమాఖ్య, కాకినాడ జిల్లాలోని అన్ని గ్రామీణ మండల సమాఖ్యలు, వాటి పరిధిలోని గ్రామ సంఘాలు ఏపీ మ్యాక్స్ చట్టం--1995 ప్రకారం నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు.సొంత ఆడిట్ సంస్థ కలిగి ఉండి, జిల్లా వ్యాప్తంగా స్వయంగా వెళ్లి ఆడిట్ నిర్వహించేందుకు ఆసక్తి ఉన్న చార్టెడ్ అకౌంటెంట్లు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.జీఎస్టీ, ఆదాయపు పన్ను ఫైలింగ్లో కనీసం 3 నుంచి 5 సంవత్సరాల అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు.ఆడిటర్ల ఎంపిక టెండర్ విధానం ద్వారా జరుగుతుందని, ఆసక్తి గల వారు మూడు రోజులలోపు కార్యాలయాన్ని స్వయంగా సందర్శించి నియమాలు, నిబంధనలను తెలుసుకోవాలని సూచించారు.సంప్రదించవలసిన చిరునామా:జిల్లా సమాఖ్య, కాకినాడ జిల్లా కార్యాలయంసి/ఓ డీఆర్డీఏ, ప్రగతి భవన్ (గ్రౌండ్ ఫ్లోర్), ఆర్.ఆర్. రోడ్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎదురుగా, కాకినాడ.

# కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం





ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**గండేపల్లి, పెన్ పవర్, ఆగస్టు 04:**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా సంక్షేమం, అభివృద్ధి ఫలాలను ప్రతి ఇంటికీ చేరవేసేందుకు చేపట్టిన "ఇంటింటికి సంక్షేమం" కార్యక్రమం గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో ఉత్సాహంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన కు మల్లేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ దొమ్మ శ్రీను ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు ఘన స్వాగతం పలికారు. అనంతరంగ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు స్థానిక నాయకులు మాట్లాడుతూ గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలని, కొత్తూరులోని నూతన వాటర్ ట్యాంక్ నిర్మించాలని గ్రామం లో ఇళ్ళ స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలు ఇప్పించవలసిందిగా ఎమ్మెల్యే నెహ్రూను గ్రామ ప్రజలు కోరారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని, ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నామని చెప్పారు,జగన్ ప్రభుత్వం లో తల్లికి వందనం కుటుంబంలోని ఒకరికే అమలు చేసారని,అదేవిదంగా జగన్ మోహన్ రెడ్డి అధికారం కోసం ప్రజలుకు మభ్యపెట్టి మాయమాటలుతో నమ్మించి అధికారం చేతికి వచ్చాక వారి స్వలాభం కోసం ఉపయోగించుకుంటారని నెహ్రూ ఆరోపించారు, కూటమి ప్రభుత్వం నిత్యం ప్రజల్లో మమేకమై ప్రజలు సమస్యలు తెలుసుకుని అవి తీరుస్తూ ప్రజలు మన్నలు పొందుతూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు,కూటమి ప్రభుత్వం ఇద్దరు, లేక ముగ్గురు ఉన్న వారికీ కూడా తల్లికి వందనం పథకం అందేలా అమలు చేసారని తెలిపారు,మల్లేపల్లి గ్రామంలోని కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి సీసీ రోడ్లు,అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే గ్రామంలోని కొత్తూరు వద్ద అతి త్వరలో వాటర్ ట్యాంక్ నిర్మించేందుకు కృషి చేస్తామని, అదేవిదంగా అర్హులైన వారికి 3 సెంట్లు చొప్పున స్థలాలు అందజేస్తామని హామీ ఇచ్చారు ఇంకా మిగిలి ఉన్న హామీలను కూడా త్వరలోనే అమలు చేసి ప్రజలకు మరింత మేలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామంలో గత రెండేళ్లలో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను ఆయన ప్రజలకు వివరించారు. అలాగే మండల పరిధి బొర్రంపాలెం గ్రామంలో స్థానిక టిడిపి నాయకులు ఎర్రం చెట్టు బాబ్జి ఆధ్వర్యంలో ఇంటింటికి సంక్షేమం కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, అడభాల భాస్కరరావు, కుంచె రాజా, కొత్త కొండబాబు, చదరం చంటిబాబు,దిడ్డి శ్రీను, రామకుర్తి నరసింహ, కాటేపల్లి భద్రం, తెలగ రెడ్డి భద్రం,పంచకట్ల రామకృష్ణ, చింతపల్లి వీరభద్రరావు,దార్లంక నూకరాజు ,తెలగరెడ్డి ప్రకాశం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు వాయిదా- ఆగస్టు 10న నిర్వహణ

**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 4:** కాకినాడ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్--2026 ద్వారా ప్రవేశాలు పొందని విద్యార్థినుల కోసం నిర్వహించాల్సిన స్పాట్ అడ్మిషన్ల తేదీ వాయిదా పడినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది.

గతంలో ఆగస్టు 5, 2026న నిర్వహించాలని ప్రకటించిన స్పాట్ అడ్మిషన్లను పరిపాలనా కారణాల వల్ల ఆగస్టు 10, 2026కు వాయిదా వేసినట్లు వెల్లడించింది.అర్హత కలిగిన విద్యార్థినులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆగస్టు 10న ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల, కాకినాడలో జరిగే స్పాట్ అడ్మిషన్లకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ జి.వి. సత్యనారాయణ మూర్తి సూచించారు.

స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన ఇతర నిబంధనలు, అర్హతలు యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు.డిప్లొమ కోర్సు లో జాయిన్ అయ్యవారు ట్యూషన్ ఫీజు రూ.4,700 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.




# 42వ డివిజన్లో ఉత్సాహంగా 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం




**కాకినాడ రూరల్, పెన్ పవర్,ఆగస్టు 4:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరవేసి,ప్రజల అభిప్రాయాలను తెలుసుకునే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం మంగళవారం కాకినాడ నగరంలోని 42వ డివిజన్లోని స్వామినగర్, చిన్న స్వామినగర్, ప్రతాప్నగర్ టీచర్స్ కాలనీల్లో ఉత్సాహంగా నిర్వహించారు.టీడీపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులతో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, సూపర్-6 హామీలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం,అన్నదాత సుఖీభవ, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు విద్యా ప్రోత్సాహం, సామాజిక భద్రతా పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో స్వామినగర్,టీచర్స్ కాలనీల్లో చేపట్టిన పక్కా గృహాల నిర్మాణం, సీసీ రోడ్లు, డ్రెయిన్లు, మంచినీటి సౌకర్యం వంటి అభివృద్ధి పనులను ప్రజలు గుర్తు చేసుకున్నారు. ఆ పనుల వల్ల కాలనీల రూపురేఖలు మారాయని,ఇప్పటికీ వాటి ప్రయోజనాలు పొందుతున్నామని స్థానికులు నాయకులకు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు మాట్లాడుతూ,ప్రజల విశ్వాసానికి అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు,మాజీ ఏఎంసీ చైర్మన్, క్లస్టర్ కన్వీనర్ కర్రి వెంకట్రాజు, క్లస్టర్ కన్వీనర్లు మిరపల ప్రకాష్, సరిదే నాగ హరినాథ్, కొమరిశెట్టి నరసింగరావు, 42వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు ఎలగా లోవరాజు, మాజీ సర్పంచ్ పిల్లి కృష్ణప్రసాద్ (బుజ్జి), మాజీ డిప్యూటీ మేయర్ కాళ్ల సత్తిబాబు, మట్టా రాము, కాళ్ల శ్రీనివాస్, కర్రి శంకర్, కొండా వినాయక్, జల్లి ముసలిరెడ్డి, యలమంచిలి భాస్కర్తో పాటు స్థానిక కూటమి నాయకులు, టీడీపీ నాయకులు,బూత్ కన్వీనర్లు, మహిళలు,యువత,కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాచపల్లిలో ఘనంగా ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు

**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, ఆగస్టు 04:**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బుద్దరాజు గోపి రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిపాలు అత్యంత అవసరమన్నారు.ప్రతి తల్లి తన బిడ్డకు పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వడం ప్రారంభించాలని, మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలే అందించాలని సూచించారు. తల్లిపాలపై సమాజంలో మరింత అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారమని, రోగనిరోధక శక్తిని పెంపొందించడంతో పాటు అనేక వ్యాధుల నుంచి రక్షిస్తాయని తెలిపారు. ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం అందించినా, రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలు కొనసాగించాలని సూచించారు. తల్లులు అపోహలకు లోనుకాకుండా వైద్యుల సూచనలు పాటించాలని కోరారు.

తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికే కాకుండా తల్లి ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. ప్రసూతి అనంతరం తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతపై ఆసుపత్రుల్లో ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నామని, ప్రతి కుటుంబం తల్లిపాల ప్రాధాన్యతను గుర్తించి తల్లులకు పూర్తి



సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాదిమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి గీత,కారే శ్రీరామ చంద్ర, మానేపల్లి సత్తిబాబు, గల్లా తాతీలు, నారిపిరెడ్డి చక్రం, నూలు వెంకట రమణ, కారే రామక్రిష్ణ, బుద్ధరాజు రామక్రిష్ణ రాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్ చక్రవేణి, అంగన్వాడి టీచర్లు, యం ఎల్ హెచ్ వి,ఆరోగ్య శాఖ సిబ్బంది, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ కవచం

ర్యాలిలో తల్లిపాల వారోత్సవం నిర్వహణ



**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 4:** ర్యాలి గ్రామంలోని 11వ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారి ఏ. గజలక్ష్మి ఆదేశాల తో సెక్టార్ సూపర్‌వైజర్ వై. అరుంధతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, ఆరు నెలల నుంచి మూడేళ్లలోపు చిన్నారుల తల్లులకు తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.

జననం తర్వాత తొలి గంటలోనే శిశువుకు తల్లిపాలు అందించడం, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల చిన్నారుల్లో రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడుతుందని అధికారులు వివరించారు. తల్లి ఆరోగ్య పరిరక్షణలోనూ తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త నాగమణి, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రైతుల విధిగా పంటల బీమా నమోదు చేయించుకోవాలి.

-మండల వ్యవసాయశాఖ అధికారిణి నాగం సుధామాధురి




**కిర్లంపూడి, పెన్ పవర్, ఆగస్టు, 04:** రైతులు విధిగా పంట బీమా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి నాగం సుధామాధురి పిలుపునిచ్చారు మంగళవారం కిర్లంపూడి మండలం గోనేడ ,కృష్ణవరం గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ' పొలం పిలుస్తుంది 'కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారిణి నాగం సుధామాధురి 'ప్రధానమంత్రి పసలీ బీమా యోజన పై రైతులకు అవగాహన కల్పించారు .

ప్రస్తుతం 'ఎల్ నినో' ప్రభావం కొనసాగుతున్నందున ప్రతి రైతు పంటల భీమా పథకంలో చేరాలన్నారు. బ్యాంకులో 'పంట రుణం పొందని రైతులు సి ఎస్ సి సెంటర్ ద్వారా ప్రీమియం చెల్లించవచ్చన్నారు.మన జిల్లాలో వరి పంటకు ఎకరానికి. రూ. 760/ ప్రీమియం చెల్లించి ఈ నెల 15 తారీకు లోపు ఈ పథకంలో చేరాలని సూచించారు.

రైతులు కావలసిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ద్వారా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కాంప్లెక్స్ ఎరువులను నాట్లు వేసిన 15 రోజులు తర్వాత వాడరాదని సూచించారు.

ఈ కార్యక్రమంలో గోనేడ ఎంపిటిసి అల్లు శివరామకృష్ణ, జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోదిరెడ్ల సుబ్బారావు ,ఏఈఓ ఎన్. సీతారామమూర్తి , వి.ఏ.ఏ లు అహ్మద్ వల్లి ,లింగేశ్వర్, పలువురు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు

## ప్రజల వద్దకే కూటమి ప్రభుత్వం 2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి-సంక్షేమం



**అంబాజీపేట, పెన్ పవర్, ఆగస్టు 04:**భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్య శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు గ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వం లో జరుగుతుందని పి గన్నవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కో కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ అన్నారు. కె. పెదపూడి గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు ప్రతి ఇంటింటికి వెళ్లి గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధి అందిస్తున్న సంక్షేమం పాలాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

నాయకుల పై ప్రజల్లో ఉన్న నమ్మకమే ఈ ప్రభుత్వానికి కొండంత బలమని ఆయన పేర్కొన్నారు.... ఈ ఇంటింటి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ యస్ సి సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమనాదం వీర హనుమంతరావు, పార్టీ సీనియర్ నాయకులు నాగాబత్తుల వెంకట సుబ్బారావు. కత్తుల బాబులు, గుంటూరీ మురళీకృష్ణంరాజు . పుల్లేటికుర్రు సొసైటీ సభ్యులు పేచ్చేటి హరిబాబు, చిక్కంపల్లం రాజు. నేదునూరి పెద్దిరాజు. మంద రాజేష్. మోకా శ్రీనివాస్. సిరా నాగరాజు. నేదునూరు వెంకటేశ్వరరావు. తదితరులు ఇంటింటి ప్రచారం కార్యక్రమం లో పాల్గొన్నారు

## భక్తుల రద్దీకి చెక్.. వాడపల్లిలో మాడవీధుల విస్తరణకు అధికారుల కసరత్తు







✷ **గ్రామస్థులతో అధికారుల సమావేశం........**
**సహకారం అందించాలని విజ్ఞప్తి**

**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 4:**
కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన శ్రీ వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి రోజురోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మాడవీధుల విస్తరణకు అధికారులు కార్యాచరణ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ఆదేశాల తో మంగళవారం ఆలయ ఉప కమిషనర్ కార్యాలయంలో గ్రామస్థులతో సమావేశం నిర్వహించి, విస్తరణ అవసరాన్ని వివరించారు.

సమావేశంలో కొత్తపేట ఆర్‌డీవో జి.వి. సత్యనారాయణ, దేవాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ వేంద్ర త్రినాథ్ రావు, ఆత్రేయపురం తహసీల్దార్ రామచంద్రమూర్తి, ఆలయ ఉప కమిషనర్ నల్లం సూర్యచక్రధర రావు, ధర్మకర్తల మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, వాడపల్లి క్షేత్రానికి నిత్యం వేలాది మంది భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో పండుగలు, ప్రత్యేక ఉత్సవాల సమయంలో రద్దీ మరింత పెరుగుతోందని తెలిపారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా దర్శనం, ఊరేగింపులు, రథోత్సవాలు సాఫీగా జరిగేందుకు మాడవీధుల విస్తరణ అత్యంత అవసరమని వివరించారు.

ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాలే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, విస్తరణ పనులకు గ్రామస్థులు సహకరించి ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అధికారులు కోరారు. గ్రామస్థుల అభిప్రాయాలను కూడా అధికారులు తెలుసుకుని, వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. పరస్పర సహకారంతో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

## గీత కులాలకు ప్రత్యేక సంక్షేమ పథకం అమలు చేయాలి



**కొత్తపేట,పెన్ పవర్,ఆగస్టు 4:**గీత కులాల ఆర్థికాభివృద్ధి కోసం అమలులో ఉన్న 10 శాతం మద్యం దుకాణాల కేటాయింపు విధానాన్ని పునఃసమీక్షించాలని, మత్స్యకార భరోసా, నేతన్న నేస్తం తరహాలో ప్రతి అర్హ గీత కుటుంబానికి ప్రత్యక్ష ఆర్థిక సాయం అందించే ప్రత్యేక సంక్షేమ పథకాన్ని అమలు చేయాలని కొత్తపేటకు చెందిన మాజీ టీడీపీ శెట్టి బలిజ సాధికారిత డైరెక్టర్ బొక్కా ప్రసాద్ కోరారు.ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు.

యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం గీత కులాలకు 10 శాతం మద్యం దుకాణాల రిజర్వేషన్ కల్పించడం స్వాగతించదగ్గ నిర్ణయమేనని, అయితే ప్రస్తుతం ప్రతి నియోజకవర్గంలో ఒకటి లేదా రెండు దుకాణాలు మాత్రమే కేటాయించడంతో కొద్దిమందికే ప్రయోజనం చేకూరుతోందని బొక్కా ప్రసాద్ పేర్కొన్నారు. వేలాది గీత కుటుంబాలు, నిరుద్యోగ యువతకు ఈ విధానం ద్వారా ప్రత్యక్ష లబ్ధి అందడం లేదన్నారు.గీత కులాలకు కేటాయించిన మద్యం దుకాణాల్లోనూ అదే వర్గానికి చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యం కల్పించాలని కోరారు.గీత కులాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి అర్హ కుటుంబానికి నేరుగా ఆర్థిక లబ్ధి చేకూరేలా ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టాలని, ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్‌ను విజ్ఞప్తి చేశారు.

## అపరాలు, చిరుధాన్యాల పంట సాగు చేయాలి



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 4:** మండలంలోని జగ్గంపేట, కాట్రావులపల్లి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు ఏఎస్ఆర్ శర్మ, వి.సుజాత, ఎ.భవాని ప్రసాద్, జగ్గంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు జి. శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం ఉన్నందున స్వల్పకాలిక రకాలు మాత్రమే వాడుకోవాలని అనగా అపరాలు, చిరుధాన్యాలు, కూరగాయలు వేసుకోవాలని సూచించారు. అంతేకాక స్వర్ణ రకంతో పాటుగా వాడుతున్న ఎం టి యు 13 18 రకానికి ఒకే రకమైన ఎరువులు వాడాలని అంతకుమించి ఎక్కువ వాడినట్లయితే పంటకాలం పెరిగే అవకాశం ఉందని ముందుగా సిఫారసు మేరకే ఎరువులు వేసుకోవాలన్నారు. అలాగే సమగ్ర సస్యరక్షణ సమగ్ర ఎరువులు యాజమాన్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ నరసింహం, ఏఈఓ పి.చంద్రమౌళి, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్యామ్, పృధ్వి, సారిక తేజస్విని, రైతులు పాల్గొన్నారు.

# ఎస్సీ బాయ్స్ హాస్టల్ భవనాన్ని నిర్మించండి

**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 4:** జగ్గంపేట ఎస్సీ బాయ్స్ హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరి రెండేళ్లు గడుస్తున్న ప్రభుత్వం కొత్త భవన నిర్మాణానికి ముందుకు రావడం లేదని బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ జుత్తుక నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులకు అనుకూలంగా లేకపోవడంతో రెండు సంవత్సరాల క్రితం తాత్కాలికంగా వేరే ప్రాంతానికి మార్చారు. పాత హాస్టల్ స్థలం విద్యార్థులకు సౌకర్యవంతమైన ప్రాంతంలో ఉండటంతో పాటు ప్రభుత్వానికి ఇప్పటికే అందుబాటులో ఉన్న స్థలం కావడం వల్ల అక్కడే కొత్త భవనం నిర్మిస్తే విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించవచ్చని ఆయన తెలిపారు. జగ్గంపేట ఎస్సీ బాయ్స్ హాస్టల్ నిర్మాణానికి నిధులు మంజూరు అయినా సరే హాస్టల్ నిర్మాణానికి కాలయాపన చేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం పాత హాస్టల్ ఉన్న స్థలంలో కాకుండా వేరే స్థలంలో నిర్మించడానికి కూటమి ప్రభుత్వ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. జగ్గంపేట నడిబొడ్డున దళితుల పిల్లలు ఉండకూడదనే దురుద్దేశంతో ఈ ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. పాత హాస్టల్ స్థలంలోనే ఆధునిక సౌకర్యాలతో నూతన భవన నిర్మాణాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులను ఆయన




కోరారు.

## జాతీయ ఎముకలు, కీళ్ల దినోత్సవం సందర్భంగా ఎముకల ఆరోగ్యంపై అవగాహన

- ధూమపానం, మద్యం అలవాట్లకు దూరంగా ఉండాలి
- డా. బొండ సూర్యరావు, డా. అడ్డాల సత్యనారాయణ



**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 4:** జాతీయ ఎముకలు మరియు కీళ్ల దినోత్సవం సందర్భంగా స్థానిక సన్‌రైజ్ ఆసుపత్రిలో ప్రజలకు ఎముకలు,కీళ్ల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎముకల వైద్య నిపుణులు డా. బొండ సూర్యరావు,దంత వైద్యులు డా. అడ్డాల సత్యనారాయణ ప్రజలకు పలు ఆరోగ్య సూచనలు చేశారు.ఈ సందర్భంగా డా. అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ, భారతదేశంలో ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ 2012లో జాతీయ ఎముకలు,కీళ్ల దినోత్సవాన్ని ప్రారంభించిందని,ప్రతి సంవత్సరం ఆగస్టు 4న "స్ట్రాంగర్ బోన్స్, స్ట్రాంగర్ ఇండియా" అనే నినాదంతో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు.ఆస్టియోపోరోసిస్ (ఎముకలు పెళుసుబారడం),ఆస్టియో ఆర్థరైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ఆస్టియోపోరోసిస్ కేవలం చేతులు, కాళ్ల ఎముకలనే కాకుండా దవడ ఎముకను కూడా ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు.ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ధూమపానం, మద్యం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.ఎముకల వైద్య నిపుణులు డా. బొండ సూర్యరావు మాట్లాడుతూ,ఆరోగ్యకరమైన ఎముకలు,కీళ్ల కోసం క్యాల్షియం, విటమిన్-డి అత్యంత అవసరమని తెలిపారు.పాలు,పెరుగు,పచ్చి ఆకుకూరలు, డ్రై ఫ్రూట్స్‌ను ఆహారంలో తరచుగా తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు నడక, యోగా లేదా ఏరోబిక్స్ చేయడం వల్ల కీళ్లు చురుకుగా ఉంటాయని, బరువులు ఎత్తే వ్యాయామాలు ఎముకల సాంద్రతను పెంచుతాయని చెప్పారు.ఉదయం ఎండలో కొంతసేపు గడపడం ద్వారా సహజసిద్ధంగా విటమిన్-డి లభిస్తుందని, మోకాళ్లపై అదనపు ఒత్తిడి పడకుండా శరీర బరువును నియంత్రణలో ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా 40--50 ఏళ్లు దాటిన మహిళలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, బలమైన ఎముకలే ఆరోగ్యకరమైన జీవితానికి పునాదని పేర్కొన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో ప్రజలతో పాటు రిబ్కా రాణి,గాయత్రి,రమ్య,నాగవల్లి పాల్గొన్నారు.

## రోటరాక్ట్ క్లబ్ నూతన కార్యవర్గం ఎంపిక



**గండేపల్లి,పెన్ పవర్,ఆగస్ట్,04** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ ఆదిత్య యూనివర్సిటీ నూతన కార్యవర్గ ఇన్‌స్టాలేషన్ సెరిమనీ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రో వైస్ చాన్సలర్ డా. ఎ. రమేష్ గారు ముఖ్య అతిథిగా హాజరుకాగా, ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్ ఆర్‌టిఎన్. పుట్ట రాజేంద్ర నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి అభినందించారు.ఈ సందర్భంగా డా. ఎ. రమేష్ గారు విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని బాధ్యతాయుతమైన నాయకులు గా ఎదగాలని సూచించారు. ఆర్‌టిఎన్. పుట్ట రాజేంద్ర మాట్లాడుతూ రోటరాక్ట్ క్లబ్ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సేవా భావం మరియు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తుంది అని తెలిపారు.కార్యక్రమంలో డీన్ ఆఫ్ స్టూడెంట్స్ యాక్టివిటీస్ డా. డి. కిషోర్ గారు, రోటరాక్ట్ క్లబ్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ వి.వి. శ్రీమన్నారాయణ గారు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం అతిథులను సత్కరించి, జాతీయ గీతాలాపన తో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ముదునూరి మురళీకృష్ణంరాజు.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, ఆగస్టు, 04:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు నియమితులయ్యారు. ఇప్పటికే నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులుగా ఉన్న ముదునూరి మురళీకృష్ణంరాజును వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర అధికార ప్రతినిధిగా తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. ముదునూరి మురళీ కృష్ణంరాజు రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎంపిక అవ్వడంతో ప్రత్తిపాడు నియోజకవర్గంలోని వైసిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఏలేశ్వరం ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మికుల జేఏసీ ఎన్నికలు ఏకగ్రీవం.

**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 4:** ఏలేశ్వరం మండల ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జె. సోమరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.జేఏసీ అధ్యక్షుడిగా ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షుడు ఎంవీఆర్ఆర్ వర్మ,ప్రధాన కార్యదర్శిగా కె. రవి,ట్రెజరర్‌గా యూటీఎఫ్‌కు చెందిన ఎస్. రాజశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జేఏసీ కో-చైర్మన్లుగా అవసరాల తిరుమల కుమార్ (కిషోర్),యూబీఎం కుమార్ (ఏపీఎస్ఆర్టీసీ),ఎస్ శేషురాజు (నగర పంచాయతీ), జి జె విల్సన్ బాబు (పెన్షనర్స్ అసోసియేషన్) ఎన్నికయ్యారు.వైస్ చైర్మన్లుగా ఎస్. పొన్నాల,సి హెచ్ కిరణ్ కుమార్, డాక్టర్ ఆర్ ఎస్ ఎన్ మూర్తి,ఎం లక్ష్మణ్ గొలగాని ని ఎన్నుకున్నారు.సహాయ కార్యదర్శులుగా పి శ్రీను, పి మణికంఠ,బి రాజేంద్ర ప్రసాద్ (మెడికల్), యు. విజయ్ కుమార్ రాజు (సీఐటీయూ), బి శ్రీహరి యాదవ్ (ఇరిగేషన్), బి కొండలరెడ్డి (యూటీఎఫ్) ఎన్నికయ్యారు.ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పి గంగాధర్ రావు దొరను ఎన్నుకున్నారు.ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ఎస్ విజయలక్ష్మి, కె సునీత, పి నానిబాబు,ఆర్. సత్యవేణిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మికుల సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయడంతో పాటు వారి హక్కుల పరిరక్షణకు జేఏసీ వేదికగా పనిచేయాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు.వివిధ ఉద్యోగ,కార్మిక సంఘాలను సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని నూతన కార్యవర్గం నిర్ణయించింది.




## సైబర్ సెక్యూరిటీ మరియు ఏఐ ఆధారిత డిజిటల్ మార్కెటింగ్ వర్క్‌షాప్-



**గండేపల్లి, పెన్ పవర్,ఆగస్ట్,04**:గండేపల్లి మండలం ఆదిత్య విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ) విభాగం ఆధ్వర్యంలో నెట్‌వర్క్ సెక్యూరిటీ మైనర్ స్ట్రీమ్‌లో చదువుతున్న మూడవ సంవత్సరం బి.టెక్ విద్యార్థుల కోసం "సైబర్ సెక్యూరిటీ మరియు ఏఐ ఆధారిత డిజిటల్ మార్కెటింగ్" అనే అంశంపై నాలుగు రోజుల ప్రత్యేక వర్క్‌షాప్ ఈ నెల 4వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నిర్వహించబడుతుంది అని డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి తెలిపారు.ఈ వర్క్‌షాప్‌లో మొత్తం 120 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. ప్రస్తుతం డిజిటల్ యుగంలో సైబర్ భద్రత, కృత్రిమ మేధస్సు , డిజిటల్ మార్కెటింగ్ రంగంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, పరిశ్రమ అవసరాలు, ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.ఈ కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ నిపుణులు, ప్రికస్ గ్రూప్ సీఈఓ ప్రమీల్ అర్జున్ మరియు కోడియో సాఫ్ట్ సొల్యూషన్స్ సీఈవో దీప్తి చౌదరి వనరుల వ్యక్తులుగా (రిసోర్స్ పర్సన్స్‌గా) హాజరై వివిధ అంశాలపై శిక్షణ అందిస్తున్నారు. సైబర్ దాడుల నివారణ, నెట్‌వర్క్ భద్రత, ఎథికల్ హ్యాకింగ్, డిజిటల్ భద్రతా విధానాలు, కృత్రిమ మేధస్సు ఆధారిత డిజిటల్ మార్కెటింగ్ వ్యూహాలు, పరిశ్రమలో అమలవుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై వారు విద్యార్థులకు ప్రాయోగిక అవగాహన కల్పించనున్నారు. సీఎస్ఈ విభాగాధిపతి డా. ఎ. ఫణి శ్రీధర్ మాట్లాడుతూ, విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ఇటువంటి వర్క్‌షాప్‌లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ డీన్ డా. ఎం. రాజేష్ మాట్లాడుతూ, విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం తో పాటు ఆచరణాత్మక నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పరిశ్రమ లో ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యక్ష అనుభవాన్ని పొందడంతో పాటు, భవిష్యత్ ఉద్యోగ అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను మెరుగుపరుచుకునే అవకాశం లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు

## ఏపీఈడబ్ల్యూఐడీసీ ఈఈగా రావి జయకర్ బాధ్యతల స్వీకరణ



### జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఈఈ

**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 4:** ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కాకినాడ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ)గా రావి జయకర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లాలో ఏపీఈడబ్ల్యూఐడీసీ ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన అంశాలపై స్వల్పంగా చర్చించినట్లు తెలిసింది.

## చెక్ బౌన్స్ కేసులో ముద్దాయికి 6 నెలలు జైలు 1 లక్ష రూపాయలు జరిమానా

**కిర్లంపూడి, పెన్ పవర్, ఆగస్టు, 04:** చెక్కు బౌన్స్ కేసులో ముద్దాయికి ప్రత్తిపాడు న్యాయస్థానం ఆరు నెలలు జైలు శిక్ష, 1లక్ష రూపాయలు జరిమానా విధించింది.సీసీ నెంబర్ 110/2919 లో నమోదు చేయబడిన కేసులో సుదీర్ఘ వాదనలు విన్న న్యాయస్తానం ఫిర్యాదు తరుపున న్యాయవాది పలివెల నాగేంద్ర రాజు, ముద్దాయి తరపున బుగత శివన్నారాయణలు వాదనలు వినిపించారు.ఫిర్యాదు తరపు న్యాయవాది నాగేంద్ర రాజు వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం, అన్నవరం గ్రామానికి చెందిన ముద్దాయి బేతా భారతి భర్త బేతా లక్ష్మణరావు కి 6 నెలలు జైలు శిక్ష 1 లక్ష రూపాయలు జరిమానాతో పాటు ఫిర్యాదుదారుడైన బలువు మల్లేశ్వర రావు కు 8,00,000/- లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వమని న్యాయస్థానం ఆదేశించింది.

## అన్ని రాజకీయ పార్టీలతో గణపతి ఉత్సవాల అఖిలపక్ష సమావేశం

**జిల్లా అడిషనల్ ఎస్పీని కలిసిన నగర గణేశ ఉత్సవ సమితి అధ్యక్షుడు దూసర్లపూడి రమణరాజు**



**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 4:** సెప్టెంబర్ 14 నుంచి 22 వరకు నిర్వహించనున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు, సెప్టెంబర్ 23, 24 తేదీల్లో జరిగే నిమజ్జన ఏర్పాట్లపై జిల్లా స్థాయిలో ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు నగర గణేశ ఉత్సవ సమితి అధ్యక్షుడు దూసర్లపూడి రమణరాజు తెలిపారు.సోమవారం జిల్లా అడిషనల్ ఎస్పీ డాక్టర్ ఎం.కిషోర్ కుమార్‌ను ఆయన చాంబర్‌లో కలిసి గణపతి పీఠం,దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గణపతి ఉత్సవాల నిర్వహణ,శాంతిభద్రతల ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం ముందస్తు సమావేశాలకు సిద్ధమవుతోందని ఈ సందర్భంగా వివరించారు.రమణరాజు మాట్లాడుతూ,నగర గణేశ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గత 38 ఏళ్లుగా కాకినాడ సిటీ వినాయక సాగర్‌లో, 12 ఏళ్లుగా వాకలపూడి సముద్రతీరంలో, నాలుగేళ్లుగా అన్నవరం పంపా తీరం, పిఠాపురం సముద్ర తీరం,సామర్లకోట కెనాల్, చిన్నకాశీ చొల్లంగి రేవు వద్ద జిల్లా స్థాయిలో గణపతి నిమజ్జనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కాకినాడ నగరంలో సుమారు 430 గణపతి మండపాలు, వాటిలో 40 వరకు భారీ విగ్రహాలు ఏర్పాటు చేయనున్నట్లు, రూరల్ ప్రాంతంలో 520 మండపాలు ఉండనున్నాయని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 3 వేల గణపతి మండపాలు ఏర్పాటు కానున్నాయని తెలిపారు.ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి జారీ చేసిన మార్గదర్శకాల మేరకు జిల్లా పోలీసు యంత్రాంగం ముందస్తు సమాచార సేకరణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు చేపడుతోందన్నారు.గణపతి మండపాల నిర్వాహకులకు ఉచిత విద్యుత్, మైక్ లైసెన్స్, పోలీసు అనుమతులు, మున్సిపల్ శానిటేషన్ వంటి అన్ని అనుమతులను సింగిల్ విండో విధానం ద్వారా అందించే చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో గత ఏడాది నిర్వాహకుల జాబితా ఆధారంగా గణపతి ఉత్సవ కమిటీలతో ముందస్తు సమావేశాలు నిర్వహించాలని జిల్లా పోలీసు అధికారులను కోరినట్లు తెలిపారు.అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ,గణపతి ఉత్సవాల నిర్వహణపై అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి జిల్లా ఆహ్వాన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.జిల్లా ఆహ్వాన కమిటీ పత్రికను ఆగస్టు 31న అన్నవరం దేవస్థానంలో ఆవిష్కరించనున్నట్లు,ఉత్సవ నిర్వాహకులతో ప్రత్యేక సమావేశాన్ని సెప్టెంబర్ తొలి వారంలో నిర్వహిస్తామని తెలిపారు.

## వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలసిన మురళీ కృష్ణంరాజు.



**కిర్లంపూడి/పెన్ పవర్, ఆగస్టు, 04:** ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు, వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి,వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని ఆయన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేయడమే కాకుండా, తనకు అప్పజెప్పిన బాధ్యతతో వైసిపి పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

